క్లుప్తంగా

నేడు ఆసర్ల గంగమ్మ తిరునాల

గాలివీడు : ఏటిగడ్డ ఆసర్ల గంగమ్మ తిరునాల మంగళవారం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. మాట్లాడుతూ మండల కేంద్రంలోని కుషావతి నదీ తీరాన వెలసిన ఆసర్ల గంగమ్మ జాతర సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మంగళవారం ఉదయం సిద్ధలకూడు నైవేద్యంతో ప్రారంభ మయ్యే జాతర రాత్రికి నిండు తిరునాలగా మారుతుందన్నారు.

పాఠశాలకు బీరువా వితరణ

రాజంపేట టౌన్ : మండలంలోని ఎన్‌టీఆర్ ప్రాథమిక పాఠశాలకు తుమ్మల అగ్రహారం ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేస్తున్న అరవ ఉమామహేశ్వరరావు సోమవారం బీరువాను వితరణ చేశారు. ఈ బీరువాను ఎంఈఓ-2 సుబ్బరాయుడు చేతులమీదుగా పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావును ఎంఈఓ అభినందించారు.

సమష్టిగా కృషి చేద్దాం



ప్రచారంలో మండలి డిప్యూటీ చైర్‌పర్సన్ జకియా ఖానం, ఎమ్మెల్యే సతీమణిలు

రాయచోటి అర్బన్ : సమష్టి కృషితో వైఎస్ఆర్ సీపీ అభ్యర్థులను గెలిపించుకుందామని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి సతీమణి శివలలిత పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని 31వ వార్డులో ఆమె రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్ జకియాఖానం, మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా, కౌన్సిలర్లు, వైఎస్ఆర్‌సీపీ నేతలతో కలసి ప్రచారం చేశారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలంటూ అభ్యర్థించారు. ప్రచారంలో ఆమె వెంట సుగవాసి శ్యామ్‌కుమార్, బేపారి మహమ్మద్‌ఖాన్, ఆనం దరెడ్డి, రియాజ్ అహమ్మద్, ఫయాజ్ అహమ్మద్, రియాజుర్ రహిమాన్, జానం రవీంద్ర, జానం రాధ, తదితరులు పాల్గొన్నారు.

నియామకం

పుల్లంపేట : వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా పుల్లంపేట మండలం ఉడుమువారిపల్లెకు చెందిన తురక శ్రీనివాసులురెడ్డి నియామకం అయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన విడుదలైంది. పుల్లంపేట పంచాయతీకు చెందిన తురక శ్రీనివాసులు రెడ్డి పార్టీకి చేసిన సేవలను గుర్తించి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు ఆయనకు రుణపడి ఉంటానన్నారు.

ప్రచారంలో మోహన్‌రెడ్డి

రామాపురం : ఎన్నికల్లో 99 శాతం హామీలను నెరవేర్చి మాట మీద నిలబడిన వ్యక్తి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే సోదరుడు గడికోట సందీప్‌కుమార్‌రెడ్డిలు అన్నారు. సోమవారం మండలంలోని చిట్లూరు గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు నాయకులు భారీ జనసందోహం మధ్య ఆత్మీయ అనురాగాలు, కర్పూర హారతులతో స్వాగతాలతో నీరాజనాలు పలికారు. ప్రతి ఒక్కరు ఎమ్మెల్యే అభ్యర్థి గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. అలానే రాచపల్లె పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో సర్పంచ్ వెంకటరెడ్డి, సింగల్‌విండో అధ్యక్షుడు ఆదినారాయణరెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

వైఎస్ జగన్‌తోనే పేదల జీవితాల్లో వెలుగులు



ఓటు అభ్యర్థిస్తున్న మైనార్టీ నాయకులు

రాజంపేట టౌన్ : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం అయితేనే పేదల జీవితాల్లో వెలుగులు చూడగలమని ముస్లిం మైనార్టీ నాయకులు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని మన్నూరులో సోమవారం ముస్లిం మైనార్టీ వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మసూద్ అలీఖాన్, ప్రతినిధులు మహమ్మద్ అలీ, మహబూబ్‌బాషాల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి జగన్ సీఎం అయ్యాక సంక్షేమ పథకాలతో ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. రాజంపేట ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండే ఆకేపాటి అమర్‌నాథరెడ్డిని ఎమ్మెల్యేగా, పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లను వారు కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జాహిద్ అలీ, ప్రతినిధులు ఖలీల్, షఫివుల్లాఖాన్, రియాజ్ దర్బార్, యూసుఫ్ తదితరు పాల్గొన్నారు.

పల్లకీలో ఊరేగిన వీరభద్రుడు

రాయచోటి టౌన్ : శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి పల్లకీలో ఊరేగారు. సోమవారం రాత్రి స్వామి మూల విరాట్‌లకు అభిషేకాలు, పూజలు నిర్వహించిన తరువాత ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం ఉత్సవ మూర్తులకు ప్రత్యేకంగా అలంకరించి పల్లకీలో ఊరేగించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

చేసిన అభివృద్ధిని ధైర్యంగా చెబుతాం

- రాయచోటి రూపురేఖలు మారుస్తాం
- ఎన్నికల్లో తెలుగుదేశంకు పరాభవం తప్పదు
- నామినేషన్ దాఖలు సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, రమేష్‌కుమార్‌రెడ్డిలు

రాయచోటి : అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ఐదేళ్లపాటు జగన్ పాలన కొనసాగిందని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం నామినేషన్ కార్యక్రమం అనంతరం మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దాఖలు చేసిన నామినేషన్ కార్యక్రమానికి రమేష్‌రెడ్డితోపాటు మాజీ జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు అలీ నవాజ్ ఖాన్, న్యాయవాది జివి రాఘవరెడ్డి, ఎమ్మెల్యే చిన్నాన్న గడికోట కుమారస్వామిరెడ్డిలతో కలిసి రెండు సెట్ల నామినేషన్లు వేసినట్టు పేర్కొన్నారు. మనుషులను రెచ్చగొట్టి, కుటుంబాలను విడకొట్టి రాజకీయాలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రజాస్వామ్య విలువలను తప్పనిసరిగా పాటించాలని శ్రీకాంత్‌రెడ్డి హితవు పలికారు. అభివృద్ధి, సంక్షేమం, శాంతి, ప్రజలకు అందుబాటులో ఉండడం వంటి విషయాలను ప్రతి రాజకీయ నాయకుడికి ఉండవలసిన లక్షణాలన్నారు. జగన్ పాలనలో జరిగిన అభివృద్ధిని ధైర్యంగా చెబుతున్నామన్నారు.

సంక్షేమం ద్వారా రూ. 2.70 లక్షల కోట్లు జమ

రూ. 2.70 లక్షల కోట్లను ప్రజల ఖాతాలలో సంక్షేమ పథకాల ద్వారా అందించిన ఘనత సీఎం జగన్‌దే అన్నారు. అర్హతే ఆధారంగా సంక్షేమ ఫలాలు అందాయన్నారు. ఒక్క రాయచోటి నియోజకవర్గానికి రూ. 2300 కోట్లు లబ్ధిదారులకు చేరయన్నారు. ఏ ఇంటికెళ్లినా ప్రతి ఇంట్లో మూడు, నాలుడు పథకాలు అందాయని ప్రజలే సంతోషంగా చెబుతున్నారన్నారు.

శాంతికి నిలయం రాయచోటి

శాంతికి నిలయంగా రాయచోటి నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామని శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ప్రజలు కూడా శాంతికి అలవాటుపడ్డారన్నారు. న్యాయంగా ఉండాలని, అన్యాయాలు, అక్రమాలు, దౌర్జన్యాలను పూర్తిగా తగ్గించామన్నారు. అక్రమ పంచాయతీలు, భూ కబ్జాలను పూర్తిగా జరగనీయకుండా చేశామని గర్వంగా చెప్పగలుగుతున్నట్టు తెలియజేశారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్నామన్నారు. కరోనా సమయంలో కూడా ప్రజలకు తోడుగా నిలిచామన్నారు. నియోజకవర్గంలో మంచి పనులు చేసి, ప్రజలకు ఎల్లవేళలా తోడుగా నిలిచినందునే ప్రజలను ఓటు అడిగే హక్కు వైఎస్సార్‌సీపీకే ఉందని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

వైఎస్సార్ సీపీకి ఒక స్టాండ్ ఉంది..

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఒక స్టాండ్ ఉందని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా అన్ని విషయాలలోనూ పార్టీ వ్యవహరిస్తోందన్నారు. మతతత్వ పార్టీలతో పొత్తు పెట్టుకోలేదన్నారు.రాబోయే తరాలకు గుర్తుండిపోయే విధంగా నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని శ్రీకాంత్‌రెడ్డి ఈ సందర్భంగా అన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలి
– మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి

సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీకి పరాభవం తప్పదని మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి జోస్యం చెప్పారు. మైనార్టీలను కించపరిచే విధంగా ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ప్రజాస్వామ్య విలువలను ప్రధాని కాలరాశారన్నారు. కూటమితో జతకట్టిన చంద్రబాబుకు ఈ భావజాలం ఉందా లేదా అనేది స్పష్టం చేయాలన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చి మాటమీద నిలబడిన జగన్‌ను మరోసారి సీఎంను చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని రమేష్‌కుమార్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలను అభ్యర్థించారు.

నిరాడంబరంగా శ్రీకాంత్ రెడ్డి నామినేషన్

రాయచోటి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా శ్రీకాంత్ రెడ్డి నిరాడంబరంగా నామినేషన్ దాఖలు చేశారు. రాయచోటిలోని (ఆర్‌డీఓ కార్యాలయం) ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సోమవారం ఉదయం 11 గంటలకు రిటర్నింగ్ అధికారి రంగస్వామికి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి రెండు సెట్ల నామినేషన్లను అందజేశారు. ఉదయం 10:45 గంటలకు రాయచోటిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ మాజీ కో-ఆప్షన్ సభ్యులు అలీ నవాజ్ ఖాన్, చిన్నాన్న గడికోట కుమార్‌స్వామిరెడ్డి, న్యాయవాది జివి రాఘవరెడ్డిలు వెంట వచ్చారు. అంతకుముందు నామినేషన్ కార్యక్రమానికి బయలుదేరిన శ్రీకాంత్‌రెడ్డికి అన్ని మండలాల పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్దలు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.

ఎంత మంది ఏకమైనా మళ్లీ సీఎం జగనే



ఎన్నికల ప్రచారంలో ఎంపీ రఘునాథరెడ్డి, నేతలు

నందలూరు (రాజంపేట) : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్ని పార్టీలు జతకట్టి వచ్చినా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి సీఎం కావడం ఖాయమని రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి, రాజంపేట ఇన్‌చార్జ్ ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డి, సీనియర్ నాయకుడు భూమన శివశంకర్‌రెడ్డిలు అన్నారు. సోమవారం రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గాబ్బిళ్ల త్రినాథ్ ఆధ్వర్యంలో అక్షర పబ్లిక్ స్కూల్ నుంచి గొల్లపల్లి, నీలిపల్లి, తురకపల్లి, నూర్ నగర్‌లో పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని, అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో జెడ్పీటీసీ గడికోట సుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అన్నం నాగేంద్ర, సర్పంచ్ మైనుద్దీన్, ఉప సర్పంచ్ ఇబ్బు, సిద్ధవరం గోపిరెడ్డి, గీతాల నరసింహారెడ్డి, గుణ యాదవ్, గంపా సుధాకర్, అరిగెల సౌమిత్రి, గుండు మల్లికార్జునరెడ్డి, అరిగె హరిబాబు, అరిగె మణి, సానా సుధాకర్ రెడ్డి, నడివీధి సుధాకర్, పల్లె గ్రీష్మంత్‌రెడ్డి, మధురాజు, ఆనాల మధు యాదవ్, గుణ యాదవ్, బయనబోయిన భాస్కర్ యాదవ్, చుక్కా వెంకటేశ్వర్లు, అఖిల్, ఓర్సు శ్రీను, పెనుబాల నాగ సుబ్బయ్య, కాకి చంద్ర, సోమిశెట్టి ప్రభాకర్, సుభాన్, ఎస్‌ఆర్‌వి లక్ష్మీ ప్రసాద్ యాదవ్, పుత్తా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యం



ప్రచారంలో రమేష్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ తదితరులు

లక్కిరెడ్డిపల్లె : జగనన్న ప్రభుత్వంలోనే సంక్షేమం సాధ్యమైందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి, అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీలు రెడ్డయ్య, ఉమాపతి రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని అనంతపురం, చౌటపల్లి గ్రామాల పరిధిలోని ఎస్సీ కాలనీ, ఈడిగపల్లిలలో సర్పంచ్ వెంకట నారాయణ రెడ్డి, కల్యాణి ప్రభాకర్ రెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ సమరసింహారెడ్డిలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వారు అభ్యర్థించారు. కార్యక్రమంలో పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరికలు



సుండుపల్లె: పార్టీ కండువాలను కప్పి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న అజయ్‌రెడ్డి



రామాపురం: కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న రమేష్‌కుమార్‌రెడ్డి


సుండుపల్లె(రాజంపేట) : వైఎస్సార్‌సీపీ నేత యర్రప్రరెడ్డి అజయ్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలోకి టీడీపీకి చెందిన 20 కుటుంబాలు చేరాయి. సోమవారం పార్టీ కార్యాలయంలో భాగంపల్లె పంచాయతీ కుంట్ల మందకు చెందిన వారికి వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఏపీ టూరిజం డైరక్టరు అజంతమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరంరెడ్డి, రహీంబాషా, రంగయ్య, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక

రామాపురం : మండలంలోని రాచపల్లి గ్రామం గంగనేరులో గత 20 సంవత్సరాలుగా టీడీపీలో ఉన్నటువంటి గాలివీటి నాగేంద్రరెడ్డి కుటుంబం సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాచపల్లి గ్రామం సర్పంచ్ వెంకట్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి కండువా కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

మండలంలోని కసిరెడ్డిగారిపల్లె గ్రామానికి చెందిన సుమారు 20 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీ పార్టీలోకి చేరాయి. వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి సమక్షంలో వారికి వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇందులో కుమార్, మహేష్, వెంకటరమణ, కృష్ణ, పవన్‌కుమార్, ధనుంజయ, సిద్దేశ్వర్, నరసింహా, సుధాకర్, వెంకటసుబ్బయ్య, చంద్రశేఖర్, పాత మేదరపల్లి యూత్ వైఎస్సార్‌సీపీలోకి చేరారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం



అమ్మా ఫ్యాన్ గుర్తుకి ఓటువేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్న ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు : పేదలకు సంక్షేమ పథకాలు నిరంతరం అందాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే రావాలని రైల్వేకోడూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండలంలోని ఓబనపల్లె పంచాయతీలోని గ్రామాలలో పార్టీ శ్రేణులతో కలిసి కొరముట్ల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ కంచుకోట అయిన ఓబనపల్లె పంచాయతీలో ప్రభుత్వవిప్‌కు బ్రహ్మరథం పట్టారు. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి జగన్ ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి కరపత్రాలు అందజేశారు. ఇంటింటికి వెళ్లి అమూల్యమైన రెండు ఓట్లను అసెంబ్లీ అభ్యర్థి తనకు, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీల్లో 99శాతం అమలు చేశామన్నారు. ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న తలంపుతో వినూత్నమైన సంక్షేమ పథకాలను తీసుకొచ్చిన వైఎస్సార్‌సీపీకి ప్రజలు పట్టం కట్టాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం అందించిన జగనన్నను తిరిగి సీఎంగా చేసుకోవాల్సిన ఆవశ్యకత అందరిపైనా ఉందన్నారు. ఎన్నికల ప్రచారంలో పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, జయచంద్రరాజు, కొరెడ్డి సిద్దయ్య, జి.సుధాకర్‌రాజు, శివసాయి, కనుపర్తి ఈశ్వరయ్య, దనుంజయ నాయుడు, శ్రీనాథ్, నాగులు నాయుడు, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి ముస్లిం యువకుల మద్దతు



వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపిన సందర్భంగా కేక్ కట్ చేస్తూ సంబరాలు జరుపుకుంటున యువకులు

సుండుపల్లె(రాజంపేట) : వైఎస్సార్‌సీపీకి ముస్లిం యువకులు మద్దతిచ్చారు. సోమవారం సుండుపల్లెలో వైఎస్సార్‌సీపీ జేసీఎస్ కన్వీనరు రెహమాన్ స్వగృహంలో ముస్లిం యువకులు భేటీ అయ్యారు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతూ టీడీపీకి ఓటు వేస్తే బీజేపీకి ఓటు వేసినట్లేనని ముస్లింలందరూ తెలుసుకోవాలన్నారు. ముస్లిం సంక్షేమం కోరుకునే పార్టీ వైఎస్సార్‌సీపీ అని, కాబట్టి ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలన్నారు.

పది పరీక్షల్లో మెరిసిన ప్రభుత్వ విద్యార్థులు

పుల్లంపేట : సోమవారం విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాలలో పుల్లంపేట ఆదర్శ పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ లీలా శ్రీహరి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది పరీక్షలు పాఠశాల నుంచి 90 మంది రాయగా, అందరూ ఉత్తీర్ణులయ్యారన్నారు. ఇందులో మడక మౌనిక 582 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది.

చిన్నమండెం : సోమవారం విడుదలైన పది పరీక్షా ఫలితాలలో మండల టాపర్‌గా ఆదర్శ పాఠశాలకు చెందిన నందిని 580 మార్కులతో మండల టాపర్‌గా నిలిచినట్లు ప్రిన్సిపల్ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 94 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారన్నారు.

సంబేపల్లె : పది పబ్లిక్ పరీక్షలలో సంబేపల్లె, దేవపట్ల, మోటకట్ల, అడవికమ్మపల్లె, శెట్టిపల్లె, పెద్దజంగంపల్లెలలోని జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. దేవపట్ల జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన మాధవి 585, రేణుక 581 మార్కులతో సత్తా చాటగా, సంబేపల్లె కేజీబీవీ విద్యార్థులు కత్తి వర్షిణీ, పి.హరిప్రియలు 580 మార్కులు సాధించారు.

రాజంపేట టౌన్ : టెన్త్ పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటారు. జెడ్పీ బాలికోన్నత పాఠశాల (గర్ల్స్ హైస్కూల్)కు చెందిన షేక్ జైబా 584 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల విభాగంలో మండల టాపర్‌గా నిలిచారు. 75.26 శాతం ఫలితాలను సాధించినట్లు ఎంఈఓ – 1 కొండూరు రఘునాథరాజు తెలిపారు.

ఒంటిమిట్ట : పది ఫలితాల్లో మండలంలో 95 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ వెంకటసుబ్బయ్య సోమవారం తెలిపారు.


సిద్ధవటం : పది పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. మండలంలోని ఐదు జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలల నుంచి 199 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 190 మంది పాసయ్యారు. 9 మంది ఫైయిల్ అయ్యారు.

నందలూరు (రాజంపేట) : మండలంలోని 596 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 549 మంది ఉత్తీర్ణత సాధించి 92.11 శాతంతో ఉత్తమ ఫలితాలు సాధించారని ఎంఈఓలు నాగయ్య, అనంత కృష్ణలు తెలిపారు.

వీరబల్లె (రాయచోటి టౌన్) : 10వ తరగతి పరీక్షల ఫలితాలు వెలువడ్డాయి. ఫలితాలలో అమ్మాయిలే పైచేయి సాధించినట్లు ఎంఈఓలు రామకృష్ణుడు, కృష్ణయ్యలు తెలిపారు. పెదివీడు జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన స్వప్న 578, ఆయిషా 570, భవ్యశ్రీ 567, ధరణి 563 మార్కులు సాధించారు. ఓదివీడు యర్రంరాజుగారిపల్లె జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన పి.ధరణి 508 మార్కులు సాధించింది.

ఓబులవారిపల్లె : పది ఫలితాల్లో విద్యార్థులు సత్తా చాటారు. పరీక్షలకు 669 మంది విద్యార్థులు హాజరుకాగా 606 మంది ఉత్తీర్ణులయ్యారని ఎంఈఓ రెడ్డయ్య తెలిపారు. వైకోట జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన కొండేటి తేజశ్రీ 576 మార్కులు సాధించగా చిన్నఓరంపాడు జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన వి.యువంతి 574 మార్కులు సాధించి రెండోస్థానం సాధించినట్లు తెలిపారు.

తల్లెంవారిపల్లె జెడ్పీహెచ్‌ఎస్ అద్భుత ఫలితాలు



పి.షాహినా 566

ఓబులవారిపల్లె: గాదెల తల్లెంవారిపల్లెలో నూతనంగా నిర్మించి ప్రారంభించిన జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు సోమవారం విడుదులైన పది పరీక్షా ఫలితాల్లో అద్భుత ఫలితాలు సాధించారు. పేద విద్యార్థులకు విద్యను చేరువ చేసేందుకు సీఎం సలహాదారు ఆర్.ధనుంజయరెడ్డి పాఠశాలను మంజూరు చేయించి ప్రారంభించారు. పాఠశాల నుంచి 41 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. విద్యార్థిని పి.షాహినా 566, ఎస్.సమీయ 547, పి.ఉషశ్రీ 545 మార్కులు సాధించారు. హెచ్‌ఎం షాహిదుల్లాను, విద్యార్థులను ధనుంజయరెడ్డి అభినందించారు.

ఆకేపాటి ప్రచారం.. ఇంటింటా బ్రహ్మరథం



ఎంపీ మేడాకు, ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటికి స్వాగతం పలుకుతున్న మైనార్టీ నాయకులు

వీరబల్లె (రాయచోటి టౌన్) : రాజంపేట వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వీరబల్లె మండలం సానిపాయి, ఓదివీడు గ్రామంలో గడప గడపకు వెళ్లి రాష్ట్రం అభివృద్ధి సాధించాలన్నా.. మీ ఇంటికే సంక్షేమ పథకాలు అందాలన్నా జగనన్నకే ఓటు వేయాలని కోరారు. సానిపాయిలోని అంచలవాండ్లపల్లె, బండకాడపల్లె, నేతివాండ్లపల్లె, నగిరి, కమ్మపల్లె, కొమ్ము హరిజనవాడ, రాచపల్లె, ఎల్లటూరువాండ్లపల్లె, కొత్తపేటలోని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఓదివీడు గ్రామంలో అన్సర్ బాషా ఇచ్చిన ఆతిథ్యాన్ని స్వీకరించారు. అనంతరం ఓదివీడు బెస్తపల్లె, ఓదివీడు కస్బా దూళ్ల హరిజనవాడ, పత్తిరాజుగారి పల్లె, గంగరాజుగారిపల్లె, చంద్రాజుగారిపల్లె, యర్రంరాజుగారిపల్లె, రామాపురం, కావలిపల్లెలోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లతో మాట్లాడుతూ తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ సీనియర్ నాయకుడు గాలివీటి విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీపీ రాజేంద్రనాథరెడ్డి, నియోజకవర్గ నాయకుడు గాలివీటి మదన్‌రెడ్డి, వీరనాగిరెడ్డి, వివేకానందరెడ్డి, వీఆర్‌రెడ్డి, కుళ్లాయిరెడ్డి, సీతారామరాజు, గుగ్గిళ్ల సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆకేపాటి, రఘునాథరెడ్డిలకు అపూర్వ స్వాగతం

ఇంటింటి ప్రచారంలో భాగంగా వీరబల్లె మండలం ఓదివీడు గ్రామంలో ఆకేపాటి అమరనాథరెడ్డి, రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథరెడ్డిలకు మైనార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఓదివీడు కస్బాలోని ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వారు అభ్యర్థించారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి



పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న అజయ్ రెడ్డి

పెనగలూరు (ఓబులవారిపల్లె) : మండలంలో సరిహద్దు పంచాయతీ అయిన కట్టావారిపల్లెలో మండుటెండలో రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కొండూరు విజయ్‌రెడ్డిలు సోమవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి అందజేసి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు. ఒక ఓటు ఎమ్మెల్యే, రెండో ఓటు ఎంపీ అభ్యర్థులకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతి ఇంటి వద్ద వివిధ సంక్షేమ పథకాలు అంది ఉంటే జగన్‌మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిగా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన తెలియజేశారు. ప్రజలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యమన్నారు. అనంతరం విజయ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో ఏదో ఒక సంక్షేమ పథకం అందేలా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. సీఎం వైఎస్ జగన్‌ను ఆశీర్వదిస్తే రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందజేస్తారని తెలియజేశారు. ప్రచారంలో స్థానిక సర్పంచ్ బాలు మోహనమ్మ, సీనియర్ నాయకుడు శివయ్య నాయుడు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కేతా చక్రపాణి, నరసయ్య నాయుడు, వెంకటయ్య నాయుడు, శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కస్తూరి కృష్ణమనాయుడు, ఓబిలి సర్పంచ్ చాంద్ బాష, మాజీ సర్పంచ్ నారాయణ, మాజీ సర్పంచ్ ఆంజనేయులు రెడ్డి, శంకర్ రెడ్డి, కాంట్రాక్టర్ గుండాల్ రెడ్డి, జెడ్పీటీసీ సుబ్బరాయుడు, వెంకటరెడ్డి, సానారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన జనసేన జిల్లా కో-ఆర్డినేటర్



రామమూర్తిను వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న కొల్లం గంగిరెడ్డి, ఎంపీపీ బాబుల్ రెడ్డిలు

పుల్లంపేట : జనసేన పార్టీ జిల్లా కో-ఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్న సింగమల రామమూర్తి సోమవారం వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. నియోజకవర్గ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, ఎంపీపీ బాబుల్ రెడ్డిలు ఆయనకు వైఎస్సార్‌సీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామమూర్తి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వంలో తన కుటుంబానికి ఎంతో లబ్ధి చేకూరిందని, జనసేనలో సరైన గుర్తింపు లేకపోవడంతో వైఎస్సార్ సీపీలో చేరడం జరిగిందన్నారు. అంతకుముందు మండల పరిధిలోని కొత్తపేట, కోనెయ్యగారిపల్లి, హరిజనవాడ, రాచపల్లెలో ఎన్నికల ప్రచారం చేశారు.

అలరించిన సంగీతం, నృత్యాలు

ఒంటిమిట్ట : శ్రీ కోదండరాముని బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి శ్రీ సీతారాముల కల్యాణోత్సవం సందర్భంగా సాయంత్రం నిర్వహించిన సంగీత కార్యక్రమాలు ఆద్యంతం భక్తిబావాన్ని పంచాయి. సాయంత్రం 4 గంటల నుంచి ఈ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ముందుగా ఎస్‌వీ సంగీతం, నృత్య కళాశాల అధ్యాపకులు లక్ష్మీ సువర్ణ బృందం నాదస్వరం – డోలు వాద్యం, మంగళప్రదంగా ప్రారంభమైంది. ఆ తరువాత ఎస్‌వీ సంగీత, నృత్యకళాశాల అధ్యాపకులు డాక్టర్ వందన, చిన్నమ్మదేవి, విద్యార్థులు కలిసి 40 మంది శ్రీరామ నామామృతం భజన సంకీర్తనలు వీనుల విందుగా గానం చేశారు. భజన సంప్రదాయంలో ఆలపించిన కీర్తనలకు భక్తులు గొంతు కలిపారు. అనంతరం ఎస్‌వీ సంగీత, నృత్య కళాశాల డాక్టర్ ఉషారాణి ఆధ్వర్యంలో సీతా కల్యాణం, రామయణ శబ్దం, పాహిరామ ప్రభో గానానికి చేసిన కూచిపూడి నృత్యం మైమరపింపచేసింది.